

manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 32 శనివారం 17 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం..
చర్చలు చివరి దశలో ఉన్నాయన్న నిర్మల!



- వీలైనంత త్వరగా ఒప్పందాన్ని ముగిస్తామన్న కేంద్రమంత్రి నిర్మల
- ఒప్పందం మొదటి దశ పూర్తయిందని, లీగల్ డ్రాఫ్ట్ సిద్ధమవుతోందని వెల్లడి
- ప్రపంచ అనిశ్చితుల మధ్య కూడా భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం
- బ్యాంకాక్‌లో జరిగిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ సమావేశాల్లో వ్యాఖ్యలు

భారత్–అమెరికా మధ్య ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం త్వరలోనే కార్యరూపం దాల్చనుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అమెరికాతో జరుగుతున్న చర్చలు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయని ఆమె తెలిపారు. బ్యాంకాక్‌లో నిర్వహిస్తున్న ఐఎంఎఫ్–ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల్లో భాగంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి దశ ఇప్పటికే ఖరారైందని, ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్ట్) సిద్ధం చేస్తున్నట్లు వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తనకు వివరించారని నిర్మల తెలిపారు. త్వరలోనే ఈ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వాణిజ్యంతో పాటు, ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో భారత ఆర్థిక వ్యవస్థ పనితీరుపై కూడా మంత్రి ప్రసంగించారు. అంతర్జాతీయంగా అనేక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ, భారత్ స్థిరమైన వృద్ధిని సాధిస్తోందని పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తదుపరి కాలంలో, గత నాలుగైదేళ్లుగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా భారత్ నిలిచిందని ఆమె గుర్తుచేశారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న సమ్మిళిత వృద్ధి విధానాలు, నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులు, కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ వంటి చర్యల వల్లే ఇది సాధ్యమైందని ఆమె వివరించారు. ప్రజాధనం వినియోగం పట్ల ప్రభుత్వానికి



పునర్విభజన బిల్లుపై కేంద్రం కసరత్తు.. ప్రత్యేక సమావేశం దిశగా అడుగులు..?
ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లుల ఆమోదం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించే అంశంపై కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

న్యూఢిల్లీ: ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లుల ఆమోదం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించే అంశంపై కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ బిల్లులకు అవసరమైన మద్దతు కూడగట్టేందుకు ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక సమావేశం నిర్వహణపై కేంద్రం కసరత్తు చేస్తోందని, త్వరలోనే సమావేశ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం.కాగా, మహిళా రిజర్వేషన్ల అమలుతో పాటు లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు–2026ను ఏప్రిల్ 17న కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే, ఆ బిల్లుకు అవసరమైన మద్దతును కూడగట్టడంలో కేంద్రం విఫలమైంది. మరోవైపు, నీట్ పేపర్ లీక్‌పై ప్రతిపక్షాల నిరసనలు, విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వ చర్యల నేపథ్యంలో వర్షాకాల సమావేశాల్లో బిల్లులను తిరిగి ప్రవేశపెట్టాలన్న కేంద్రం ప్రయత్నాలు ముందుకు సాగలేదు. దీంతో ఈ ప్రతిపాదనలను మరోసారి పార్లమెంట్ ముందుకు

సికింద్రాబాద్‌లో కేజేఆర్ గార్డెన్ కూల్చివేత



సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని కేజేఆర్ గార్డెన్ కూల్చివేత
అక్రమ ఫంక్షన్ హాల్‌గా నిర్మించారని అధికారుల చర్యలు
1996 నుంచి కొనసాగుతున్న న్యాయపోరాటానికి తెర
కోర్టు తీర్పుతో రంగంలోకి దిగిన కంటోన్మెంట్ బోర్డు
జేసీబీలతో నిర్మాణం నేలమట్టం



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తుమ్మల భేటీ.. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రానికి కీలక వినతులు
కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తెలంగాణ వ్యవసాయ, చేనేత, సహకార మంత్రిత్వ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు భేటీ అయ్యారు. ఈ మేరకు తెలంగాణ అభివృద్ధి కోసం పలు అంశాలపై చర్యలు తీసుకోవాలంటూ కేంద్రానికి వినతిపత్రం అందజేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 16: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తెలంగాణ వ్యవసాయ, చేనేత, సహకార మంత్రిత్వ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు భేటీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్ర అభివృద్ధి నేపథ్యంలో ఈ కింది అంశాలపై కేంద్రానికి వినతి పత్రం సమర్పించారు. యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు మహానది బొగ్గును కేటాయించడం, రాష్ట్రానికి నిరంతర యూరియా సరఫరా చేయడం, ఆర్ఎఫ్‌సీఎల్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు.సత్తుపల్లి బొగ్గు బ్లాక్-××× ను సింగరేణికి కేటాయించాలని, భద్రాద్రి కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటును వేగవంతం చేయాలని తుమ్మల కేంద్రానికి విన్నవించారు. దానితోపాటు రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరినట్లు తెలుస్తోంది. సత్తుపల్లి--కొవ్వూరు రైల్వే లైన్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పెనుబల్లి--కొండపల్లి, పాండురంగాపురం--మల్కన్‌గిరి రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి వినతి పత్రం సమర్పించారు.కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తెలంగాణ వ్యవసాయ, చేనేత, సహకార మంత్రిత్వ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు భేటీ అయ్యారు. ఈ మేరకు తెలంగాణ అభివృద్ధి కోసం పలు అంశాలపై చర్యలు తీసుకోవాలంటూ కేంద్రానికి వినతిపత్రం అందజేశారు.

రైతులను త్యాగాలు కోరడమా?
ప్రభుత్వంపై కవిత విమర్శ



ఎల్ నినో ప్రభావంపై రేవంత్ ప్రభుత్వం విఫలమైందని కవిత విమర్శ
ముందస్తు హెచ్చరికలు ఉన్నా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆరోపణ
వ్యవసాయ కూలీలకు రూ.12,000, జీవిత బీమా అందించాలని డిమాండ్

ఎల్ నినో ప్రభావం, రాష్ట్రంలో రాబోయే నీటి కొరతను ఎదుర్కోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వానికి దూరదృష్టి కొరవడిందని ఆమె ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఎల్ నినో ప్రభావంపై నిపుణులు ఏడాది ప్రారంభంలోనే హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని, సకాలంలో నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని అన్నారు. పొరుగు రాష్ట్రాలు ఇప్పటికే కరవు మండలాలను ప్రకటించి కేంద్రానికి నివేదికలు సమర్పించాయని, కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు రైతులను త్యాగాలు చేయాలని కోరడం దారుణమని ఆమె విమర్శించారు.రాబోయే 10 నెలలు

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం.. చర్చలు చివరి దశలో ఉన్నాయన్న నిర్మల!

వీలైనంత త్వరగా ఒప్పందాన్ని ముగిస్తామన్న కేంద్రమంత్రి నిర్మల ఒప్పందం మొదటి దశ పూర్తయిందని, లీగల్ డ్రాఫ్ట్ సిద్ధమవుతోందని వెల్లడి

ప్రపంచ అనిశ్చితుల మధ్య కూడా భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టంబ్యాంకాక్‌లో జరిగిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ సమావేశాల్లో వ్యాఖ్యలుభారత్-అమెరికా మధ్య ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం త్వరలోనే కార్యరూపం దాల్చనుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అమెరికాతో జరుగుతున్న చర్చలు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయని ఆమె తెలిపారు. బ్యాంకాక్‌లో నిర్వహిస్తున్న ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల్లో భాగంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి దశ ఇప్పటికే ఖరారైందని, ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్ట్) సిద్ధం చేస్తున్నట్లు వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తనకు వివరించారని నిర్మల తెలిపారు. త్వరలోనే ఈ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వాణిజ్యంతో పాటు, ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో భారత ఆర్థిక వ్యవస్థ పనితీరుపై కూడా మంత్రి ప్రసంగించారు. అంతర్జాతీయంగా అనేక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ, భారత్ స్థిరమైన వృద్ధిని సాధిస్తోందని పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తదుపరి కాలంలో, గత నాలుగైదేళ్లుగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా భారత్ నిలిచిందని ఆమె గుర్తుచేశారు.ప్రభుత్వం అనుసరిస్తున్న సమ్మిళిత వృద్ధి విధానాలు, నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులు, కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ వంటి చర్యల వల్లే ఇది సాధ్యమైందని ఆమె వివరించారు. ప్రజాధనం వినియోగం పట్ల ప్రభుత్వానికి పూర్తి జవాబుదారీతనం ఉందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు

పునర్విభజన బిల్లుపై కేంద్రం కసరత్తు.. ప్రత్యేక సమావేశం దిశగా అడుగులు..?

న్యూఢిల్లీ: ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లుల ఆమోదం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించే అంశంపై కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ బిల్లులకు అవసరమైన మద్దతు కూడగట్టేందుకు ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక సమావేశం నిర్వహణపై కేంద్రం కసరత్తు చేస్తోందని, త్వరలోనే సమావేశ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం.కాగా, మహిళా రిజర్వేషన్ల అమలుతో పాటు లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను ఏప్రిల్ 17న కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే, ఆ బిల్లుకు అవసరమైన మద్దతును కూడగట్టడంలో కేంద్రం విఫలమైంది. మరోవైపు, నీట్ పేపర్ లీక్‌పై ప్రతిపక్షాల నిరసనలు, విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వ చర్యల నేపథ్యంలో వర్షాకాల సమావేశాల్లో బిల్లులను తిరిగి ప్రవేశపెట్టాలన్న కేంద్రం ప్రయత్నాలు ముందుకు సాగలేదు. దీంతో ఈ ప్రతిపాదనలను మరోసారి పార్లమెంట్ ముందుకు తీసుకురావాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇందుకోసం తనకు మద్దతిచ్చే పార్టీల సంఖ్యను పెంచుకునేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ మేరకు 22 మంది ఎంపీలు ఉన్న డీఎంకేతో కేంద్రం చర్చలు జరుపుతోందని సమాచారం. అలాగే, మరికొన్ని చిన్న పార్టీలతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మరోవైపు, అక్టోబర్ 26, 27 తేదీల్లో పార్లమెంట్‌లో 12వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం జరగనుంది. ఈ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తేదీలను ఖరారు చేసే అవకాశం ఉంది. ఒకవేళ ప్రత్యేక సమావేశాల నిర్వహణపై కేంద్రం నిర్ణయం తీసుకుంటే ఇండియా కూటమి ఏ విధంగా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారనుంది.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తుమ్మల భేటీ.. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రానికి కీలక వినతులు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తెలంగాణ వ్యవసాయ, చేనేత, సహకార మంత్రిత్వ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు భేటీ అయ్యారు. ఈ మేరకు తెలంగాణ అభివృద్ధి కోసం పలు అంశాలపై చర్యలు తీసుకోవాలంటూ కేంద్రానికి వినతిపత్రం అందజేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 16: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తెలంగాణ వ్యవసాయ, చేనేత, సహకార మంత్రిత్వ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు భేటీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్ర అభివృద్ధి నేపథ్యంలో ఈ కింది అంశాలపై కేంద్రానికి వినతి పత్రం సమర్పించారు. యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు మహానది బొగ్గును కేటాయించడం, రాష్ట్రానికి నిరంతర యూరియా సరఫరా చేయడం, ఆర్ఎఫ్‌సీఎల్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు.సత్తుపల్లి బొగ్గు బ్లాక్-××× ను సింగరేణికి కేటాయించాలని, భద్రాద్రి కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటును వేగవంతం చేయాలని తుమ్మల కేంద్రానికి విన్నవించారు. దానితోపాటు రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరినట్లు తెలుస్తోంది. సత్తుపల్లి--కొవ్వూరు రైల్వే లైన్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పెనుబల్లి--కొండపల్లి, పాండురంగాపురం--మల్కన్‌గిరి రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి వినతి పత్రం సమర్పించారు.

సికింద్రాబాద్‌లో కేజేఆర్ గార్డెన్ కూల్చివేత

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో దశాబ్దాలుగా వివాదాస్పదంగా ఉన్న కేజేఆర్ గార్డెన్‌ను కంటోన్మెంట్ బోర్డు అధికారులు శుక్రవారం పూర్తిగా నేలమట్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మించి, ఫంక్షన్ హాల్‌గా నిర్వహిస్తున్న ఈ కట్టడంపై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. న్యాయస్థాన ఆదేశాల మేరకు ఈ కూల్చివేత ప్రక్రియను చేపట్టారు.శుక్రవారం ఉదయం కంటోన్మెంట్ అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ యంత్రాలతో కేజేఆర్ గార్డెన్ వద్దకు చేరుకున్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని కూల్చివేయడం ప్రారంభించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు. కొద్ది గంటల వ్యవధిలోనే ఆ నిర్మాణాన్ని అధికారులు పూర్తిగా నేలమట్టం చేశారు.సదరు స్థలంలో అక్రమ నిర్మాణంపై 1996 నుంచి న్యాయస్థానంలో వివాదం కొనసాగుతోంది. కేజేఆర్ గార్డెన్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ఫంక్షన్ హాల్‌ను నిర్మించి, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తోందని కంటోన్మెంట్ బోర్డు గతంలోనే స్పష్టం చేసింది. దీనిపై సుదీర్ఘకాలం పాటు సాగిన న్యాయపోరాటంలో ఇటీవలే న్యాయస్థానం కంటోన్మెంట్ బోర్డుకు అనుకూలంగా తీర్పు వెలువరించింది.కోర్టు ఆదేశాల మేరకు కంటోన్మెంట్ అధికారులు ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో దాదాపు రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న వివాదానికి తెరపడినట్లయింది. అధికారులు ఈ చర్యతో కంటోన్మెంట్ ప్రాంతంలోని ఇతర అక్రమ నిర్మాణదారులకు గట్టి హెచ్చరికలు జారీ చేసినట్లయింది.

రైతులను త్యాగాలు కోరడమా?: ప్రభుత్వంపై కవిత విమర్శ

ఎల్ నినో ప్రభావంపై రేవంత్ ప్రభుత్వం విఫలమైందని కవిత విమర్శ ముందస్తు హెచ్చరికలు ఉన్నా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆరోపణ

వ్యవసాయ కూలీలకు రూ.12,000, జీవిత బీమా అందించాలని డిమాండ్ ఎల్ నినో ప్రభావం, రాష్ట్రంలో రాబోయే నీటి కొరతను ఎదుర్కోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ రక్షణ సేనఅధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వానికి దూరదృష్టి కొరవడిందని ఆమె ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఎల్ నినో ప్రభావంపై నిపుణులు ఏడాది ప్రారంభంలోనే హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని, సకాలంలో నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని అన్నారు. పొరుగు రాష్ట్రాలు ఇప్పటికే కరవు మండలాలను ప్రకటించి కేంద్రానికి నివేదికలు సమర్పించాయని, కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు రైతులను త్యాగాలు చేయాలని కోరడం దారుణమని ఆమె విమర్శించారు.రాబోయే 10 నెలలు రాష్ట్రం తీవ్ర నీటి కొరతను ఎదుర్కోనుందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి దాదాపు 30 నెలలు గడుస్తున్నా ఇంకా పాత ప్రభుత్వంపై నిందలు వేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12,000 ఇచ్చే పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, కరవు పరిస్థితుల దృష్ట్యా వారికి జీవిత బీమా సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.ఇదే సమయంలో, యాదాద్రి పవర్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కవిత ఆరోపించారు. ఏవైనా ప్రైవేటు కంపెనీలతో ఒప్పందాలు జరిగాయా? అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుతూ, రాష్ట్రంలో మాత్రం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

పోలీసు,అటవీ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలి

రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా

అటవీ అధికారులకు భద్రత, అటవీ భూముల పరిరక్షణపై సమీక్ష...

మంచిర్యాల,(మణి సాక్షి)న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 16:

అటవీ భూముల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణను సమర్థవంతంగా అమలు చేయడానికి పోలీసు, అటవీ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శుక్రవారం రామగుండం సీపీ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, పెద్దపల్లి డిఎఫ్ఓ కృష్ణ గౌడ్, మంచిర్యాల డిఎఫ్ఓ రాహుల్ జాదవ్, ఏసిపి లతో కలిసి అటవీ అధికారులకు భద్రత, అటవీ భూముల పరిరక్షణ, ప్రజలతో అటవీ శాఖ సిబ్బంది సమన్వయం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలతో సమన్వయంతో పనిచేస్తూ, వారితో సత్సంబంధాలను కొనసాగించాలని సూచించారు. అటవీ చట్టాలు, నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగాలని తెలిపారు.అటవీ శాఖ అధికారులు, సిబ్బందిపై దాడులు చేయడం ,విధుల నిర్వహణకు ఆటంకం కలిగించడం, బెదిరింపులకు పాల్పడడం వంటి ఘటనలను తీవ్రంగా పరిగణించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మహిళా అటవీ ఉద్యోగులతో సహా విధుల్లో ఉన్న అటవీ సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని సూచించారు. అటవీ సిబ్బందిపై జరిగిన దాడులు, విధులకు ఆటంకం కలిగించిన ఘటనలను సమీక్షించి, సంబంధిత కేసుల్లో చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొక్కల పెంపకం, అటవీ సరిహద్దుల నిర్ధారణ, ఆక్రమణల నుంచి విముక్తి కల్పించిన రిజర్వ్ ఫారెస్ట్ భూముల పరిరక్షణ వంటి కార్యక్రమాల నిర్వహణలో అటవీ సిబ్బందికి అవసరమైన పోలీసు బందోబస్తు కల్పించాలని తెలిపారు.అటవీ అధికారులపై దాడులు, విధులకు ఆటంకం, సిబ్బందిని అక్రమంగా నిర్బంధించడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, అధికారులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం తక్షణమే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కేసులపై నిష్పక్షపాతంగా దర్యాప్తు పూర్తి చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ అటవీ సంరక్షణ కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడడంతో పాటు, అటవీ సిబ్బందికి తగిన భద్రతకల్పించాలన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కాంపా నిధులపై ప్రతికూల ప్రభావం పడకుండా ప్రభుత్వ కార్యక్రమాలు సజావుగా కొనసాగేందుకు క్షేత్రస్థాయిలో పోలీసు, అటవీ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ కె శ్రీనివాస్, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాశ్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ గోపి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ, సర్వేశ్వర్ డీసీఎఫ్ జి రామూర్తి, ఎఫ్‌డీఓ కాగజ్‌నగర్ రామమోహన్, ఎఫ్‌డీఓ జన్నారం విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్....

మంచిర్యాల,(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 16:

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలను, వైద్య పరికరాలు, కార్డులు, రిజిస్టర్లు, వివిధ విభాగాలు, గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలు, చిన్నారుల చికిత్స విభాగం, ఐసియూ గదులను, పడకలు, పిల్లల విభాగంలో ఏసీలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఆసుపత్రికి ప్రతిరోజూ వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, వారి బరువు, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోగులకు వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో ఇంకా సదుపాయాలు, వైద్య పరికరాలు, ఏసీలు ఇతరత్రా అవసరం ఉన్నట్లయితే వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని, మరమ్మతులకు గురైనట్లయితే వెంటనే మరమ్మతులు చేయించాలని, రోగులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రి అధికారులు కోరిన అవసరమైన సదుపాయాలను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో మద్యం సేవించి వచ్చి గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అటువంటి ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆసుపత్రిలో ప్రశాంతమైన వాతావరణాన్ని కొనసాగిస్తూ రోగులు, వారి సహాయకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డా అశోక్ కుమార్, ఆర్ఎంఓ డా శ్రీధర్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

సరైన జీవనశైలితో వెన్ననొప్పికి చెక్

- సెల్‌ఫోన్, గ్యాడ్జెట్ల మితిమీరిన వాడకంతో మెడ, నడుము నొప్పులు

- మెడికవర్ న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి..

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 16:



మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ తగ్గడం, కూర్చునే భంగిమలో లోపాలు, సెల్‌ఫోన్లు, ఇతర గ్యాడ్జెట్ల మితిమీరిన వినియోగం కారణంగా మెడ, నడుము నొప్పుల సమస్యలు పెరుగుతున్నాయని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి పేర్కొన్నారు. వరల్డ్ స్పైన్ డే సందర్భంగా శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూరో సర్జన్ డాక్టర్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ సరైన జీవనశైలి, క్రమం తప్పని వ్యాయామం, తగిన జాగ్రత్తలతో వెన్నుముక సమస్యలను చాలావరకు నివారించవచ్చని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చాలామంది మెడ, నడుము నొప్పులతో బాధపడుతున్నారని, కొన్ని సందర్భాల్లో మెడ భాగంలోని వెన్నుముక నరాలపై ఒత్తిడి పడటంతో తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. రోజూ వ్యాయామం చేయడం, కూర్చునేటప్పుడు, నిలబడేటప్పుడు సరైన పద్ధతిని పాటించడం, ఎక్కువసేపు ఒకే స్థితిలో కూర్చోకుండా మధ్యమధ్యలో కదలడం, ఫోన్, ల్యాప్‌టాప్ వినియోగాన్ని పరిమితం చేయడం ద్వారా వెన్నుముక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. వెన్నుముక శస్త్రచికిత్సలంటే భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆధునిక వైద్య సాంకేతికతతో మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ విధానంలో చిన్న గాటు ద్వారా శస్త్రచికిత్సలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి శస్త్రచికిత్స జరిగిన రోజే లేదా మరుసటి రోజు డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. ఇటువంటి ఆధునిక చికిత్సా సదుపాయాలు కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ సమావేశంలో డాక్టర్ వినయ్ కుమార్, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, మనోజ్ కుమార్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి.

వక్ఫ్ బోర్డు చైర్మన్ ను కోరిన జిల్లా డిసిసి మైనార్టీ చైర్మన్ నయీం...

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 16:



జగిత్యాల జిల్లాలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఎం.ఏ. నయీమ్, తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీని కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని వక్ఫ్ బోర్డు కార్యాలయంలో చైర్మన్ ను కలిసిన నయీమ్, జిల్లాలో వక్ఫ్ భూముల స్థితిగతులను వివరించారు. ఆస్తులు అక్రమ ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణ పెంచాలని, ఆక్రమణలకు గురైన వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా డిసిసి మైనార్టీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నయీమ్ ను వక్ఫ్ బోర్డు చైర్మన్ శాలువాతో సన్మానించి అభినందించారు. జిల్లాలో మైనారిటీలను సంఘటితం చేస్తూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చినట్లు నయీమ్ తెలిపారు

సీనియర్ పాత్రికేయులు జంగం విజయ్ కన్నుమూత

టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రగాఢ సంతాపం....

మెట్‌పల్లి:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 16:



మెట్‌పల్లి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ అనారోగ్యంతో కన్నుమూశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో మెట్‌పల్లి పాత్రికేయ రంగంలో విషాదం అలుముకుంది.సుదీర్ఘకాలంగా పాత్రికేయ రంగంలో సేవలందించిన జంగం విజయ్ మృతి పట్ల జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహచర పాత్రికేయుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరం సంజీవ్, కార్యదర్శి మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ.. జంగం విజయ్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.జంగం విజయ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబానికి తమ సంఘం అండగా ఉంటుందని, వారి దుఃఖంలో భాగస్వాములమవుతున్నామని తెలిపారు. ఆయన మృతి పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, రాబోయే జీహెచ్ఎంసీ, గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా: చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడటమే లక్ష్యం.. పార్టీ అధిష్ఠానం నాపై ఉంచిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తా

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి....

హైదరాబాద్:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 16.



కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రమని, ఈ పార్టీలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, ప్రజాసేవ, రాబోయే ఎన్నికల్లో విజయమే తన ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర, బలమైన ప్రజా పునాదులు ఉన్నాయని, దేశ నిర్మాణంలో పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆమె పేర్కొన్నారు. పార్టీని స్థాపించిన నాటి నుంచి ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అటువంటి చారిత్రక వారసత్వం కలిగిన పార్టీలో జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడం తనకు ఎంతో గర్వకారణమని, అదే సమయంలో మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోందని అన్నారు.తనకు ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ ఓబీసీ పరిశీలకుడు, మాజీ ఎంపీ వి. హనుమంతరావులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ అధిష్ఠానానికి, శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నాయకత్వంపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని ఆమె పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ, రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడాలన్న లక్ష్య సాధనకు తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంరాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి సమష్టి కృషి అవసరమని పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతానని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్తానని పేర్కొన్నారు.తనపై నమ్మకంతో కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తానని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తన తొలి ప్రసంగంలో స్పష్టం చేశారు.

రిపోర్టర్లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్ఐ పై క్రిమినల్ చర్యలు, సస్పెండ్ చేయాలి

రాష్ట్ర గవర్నర్, మానవ హక్కుల కమిషన్ కు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి ఫిర్యాదు....

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 16:



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సైపై వార్త కథనాలు రాస్తే కక్ష పూరితంగా వ్యవహరించి ఇద్దరు రిపోర్టర్లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై శ్రీకాంత్ పై విచారణ జరిపి ఆయనను సస్పెండ్ చేయడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ గవర్నర్, మానవహక్కుల కమిషన్ చైర్మన్ కు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ఫిర్యాదు చేశారు.ఎస్సైని సస్పెండ్ చేయాలనీ కోరుతూ మెయిల్ ద్వారా జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిజెఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్నం కిషన్ రెడ్డిలి శుక్రవారం రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ లకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఇద్దరు రిపోర్టర్లు శేఖర్, సంపత్ లను ఎస్ఐ శ్రీకాంత్ అక్రమంగా నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, అధికార దుర్వినియోగం, లంచాల వసూళ్లపై వార్తలు రాసినందుకే కక్షపూరితంగా ఈ దాడి జరిగిందని ఆయన ఆరోపించారు.ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి మాత్రమే కాక మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని, రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ (ఆర్టికల్ 19(1)(ఖ)) కు విరుద్ధమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.అయితే ఎస్సై శ్రీకాంత్ ను జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేసి చేతులు దులుపుకోవద్దని,

ఈ ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరిపి, బాధ్యుడైన ఎస్ఐ పై శాఖాపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన పిర్యాదులో కోరారు.

బాధిత విలేకరులకు న్యాయం, రక్షణ కల్పించాలని కిషన్ రెడ్డి గవర్నర్, మానవహక్కుల కమిషన్ చైర్మన్ లను కోరారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.జర్నలిస్టుల రక్షణ చట్టం అమలు దిశగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఫిర్యాదులో కోరినట్లు ఆయన తెలిపారు.ఫిర్యాదుతో పాటు దినపత్రికల్లో వచ్చిన వార్త క్లిప్పింగులను జతపరిచినట్లు కిషన్ రెడ్డి వివరించారు.

హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిన వేడుకలు -వర్కాల సత్యనారాయణ....

హైదరాబాద్:(మణి సాక్షి)న్యూస్ అక్టోబర్ 15:





తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వర్కాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. సుమారు 500 మంది మహిళలు పాల్గొన్న ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల బతుకమ్మ పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాముఖ్యతను వివరిస్తూ తన అనుభవాలను మహిళలతో పంచుకున్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలతో బతుకమ్మను అలంకరించి సామూహికంగా వేడుకలుజరుపుకోవడం తెలంగాణసంప్రదాయాల గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటూ, వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.కలెక్టర్ మహిళలతో కలిసి వేడుకల్లో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 500 మంది మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయబద్ధంగా సంబరాలు నిర్వహించారు. మహిళలందరూ కలిసికట్టుగా పాల్గొనడంతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభతో కళకళలాడింది. కార్యక్రమానికి హాజరైన వారందరికీ నిర్వాహకులు రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ నారాయణ, పరిపాలన అధికారి వెంకటరామిరెడ్డి, తెలంగాణ ఉద్యోగుల సంఘం కార్యదర్శి మహేందర్, ఎంబీ కృష్ణ యాదవ్, ఉపాధ్యక్షుడు రాంరాజ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, మహిళల ఐక్యతను చాటిచెబుతూ, జిల్లా కలెక్టర్‌తో పాటు ఉద్యోగులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ బతుకమ్మ సంబరాలు ఘనంగా ముగిశాయి.

ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోందని మంత్రి

అర్బన్ హౌసింగ్ కాలని ప్రజలు విద్యార్థుల రవాణా సౌకర్యార్థం ఆర్ టి సి బస్సు ను ప్రారంభించారు.....

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 16:





జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్ల నిధులతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలనే ఉద్దేశంతో రూ.2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజల్లో ఇప్పటివరకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందని వారు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకొని పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా కాలనీలోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాల వారికి ప్రార్థనా స్థలాలు ఏర్పాటు చేసే అంశంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిందూ సోదరులకుదేవాలయం, ముస్లింలకు మసీదు, క్రైస్తవులకు చర్చి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కాలనీలో సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ సమస్య పరిష్కారానికి మొబైల్ టవర్ ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలుతీసుకుంటామని హామీ ఇచ్చారు.కాలనీలో నివసించే ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో బస్సు సర్వీసును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ తదితర మౌలిక సదుపాయాలతో పాటు ప్రజలకు అవసరమైన ఇతర సౌకర్యాలను కూడా దశలవారీగా కల్పిస్తామని చెప్పారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ

అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కాలనీలో విద్యుత్ సరఫరా మెరుగుపరిచేందుకు రూ.2.77 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం బస్సు సర్వీసును ప్రారంభించడం ద్వారా కాలనీ వాసులకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ

జిల్లాలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గృహజ్యోతి పథకం కింద అర్హత ఉన్నప్పటికీ ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందని కుటుంబాలు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ వంటి సదుపాయాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటూ, కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగినందయ్య,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్, టిపిసిసి. సెక్రటరీ బండ శంకర్ కౌన్సిలర్ లు,విద్యుత్ శాఖ అధికారులు, హౌసింగ్‌అధికారులు, తహసీల్దార్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జగ్గసాగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు: వైద్యాధికారులు డాక్టర్ వాణి రెడ్డి,డాక్టర్ శివాని రెడ్డి.....

మెట్ పల్లి:(మణి సాక్షి) అక్టోబర్ 16:

జగ్గసాగర్: మెట్టుపల్లి మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జగ్గసాగర్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వొంటెల వాణి రెడ్డి, డాక్టర్ శివాని రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, బతుకమ్మ పాటలు పాడుతూ సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతిపై ప్రేమకు, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్‌సెంటర్ వైద్యులు, సీహెచ్ఓ వెంకట లక్ష్మి, సూపర్‌వైజర్లు రమేష్, జగన్నాథం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.



గురుకుల పాఠశాలలో వసతులపై ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సమీక్ష

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి.ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 16:జగిత్యాల

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల పరిధిలోని గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అందుతున్న వసతులు, హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, హాస్టళ్లలో ఉన్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే సమయానికి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన వసతులను కల్పించేందుకు అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు.విద్యార్థులకు మంజూరైన పుస్తకాలు,యూనిఫామ్ తో పాటు ఇతర అవసరమైన సామాగ్రి విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సూచించారు.

ఈ సమావేశంలో బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి కె.వై. ప్రసాద్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నరేశ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, హాస్టల్ వార్డెన్లు,గురుకుల పాఠశాలలు, కళాశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- ఉత్సాహంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్....

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 16:

బతుకమ్మ సంబరాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.తెలంగాణ ఆడబిడ్డలకు ఎంతో ప్రత్యేకమైన పండగ బతుకమ్మ పండుగ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు.తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన పేర్లతో బతుకమ్మ పండగ మహిళలు నిర్వహిస్తారని,

ఈరోజు ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ (బియ్యం పిండితో వేప పండ్ల ఆకారాలు) కాగా ప్రకృతి ప్రసాదించిన తంగేడు, గునగ, బంతి రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఆట,పాటలతో పండుగ చేసుకోవడం నిజంగా కన్నులపండుగలా ఉందనిఈ వేడుకల్లో పాల్గొనడం అనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.సంబంధిత శాఖ మహిళా అధికారులు,సిబ్బంది ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పడుతూ బతుకమ్మ ఆడారు.మహిళలు బతుకమ్మ నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు, వాగుల వద్ద జాగ్రత్త వహించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా



గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, జిల్లా వైద్య అధికారి సుజాత, సంబంధిత మహిళా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పంటల కొనుగోలు ప్రక్రియకు లారీల యజమానులు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 16:

జిల్లాలో పత్తి, వరి తదితర పంటల కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు లారీల యజమానులు, జిల్లా లారీ అసోసియేషన్ ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. పంటల కొనుగోలు కేంద్రాల నుంచి పంటలను తరలించే రవాణా ప్రక్రియలో, కొనుగోలు కేంద్రాల వద్ద లారీలను అందుబాటులో ఉంచడం, అవసరమైన సమయంలో రవాణా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలలో లారీల యజమానులు సహకరించాలని, పంటల కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పంటల కొనుగోలు, రవాణా ప్రక్రియలు నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియకు ఆటంకాలు కలిగించినట్లయితే సంబంధిత వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. పంటల కొనుగోలుకు అవసరమైన రవాణా సదుపాయాలను సమకూర్చే క్రమంలో, అవసరాన్ని బట్టి ఇతర ప్రాంతాల నుంచి లారీలను జిల్లాలోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా లారీ అసోసియేషన్ ప్రతినిధులు, లారీల యజమానులు జిల్లా యంత్రాంగానికి సహకరిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.



